# విజయం

అక్షర సమరానికి నాంది..

మంచిర్యాల
అసిఫాబాద్
ఆదిలాబాద్



పేజీలు : 08 | శనివారం 08 ఏప్రిల్ 2023 | www.vijayamdaily.co.in


## బిఆర్ఎస్ గెలుపుకి కృషి చేయాలి



ఇచ్చోడ (బజార్ హత్నూర్) ఏప్రిల్ 07 (విజయం న్యూస్) :

వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు అన్నారు. బజార్ హత్నూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనల తిరుమల గార్డెన్ లో నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలకు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ.. బజార్ హత్నూర్ మండల కేంద్రానికి కూడా రోడ్లు సరిగా లేని రోజులు చూసాం కాని తెలంగాణ రాష్ట్రం వచ్చాక గిరిజన గ్రామాల చిరకాల వాంఛలను నెరవేర్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పాటు పడ్డ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని అన్నారు. అదేవిధంగా మనం చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికి చేర్చలన్నారు. బీజేపీ నాయకులు కేసీఆర్ ని జైలుకు పంపిస్తామని పదే పదే చెప్పతున్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మి ఇచ్చినందుక, రైతు బంధు , రైతు భీమా , దళిత బంధు, 24 గంటల కరెంటు ఇచ్చినందుక జైలుకు పంపిస్తామన్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మండల కన్వీనర్ రాజారాం, అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్, సర్పంచ్ లావణ్య. సాయన్న, ఎంపీటీసీ తిరుమల. మురళీకృష్ణ, ఉప సర్పంచ్ విలాస్, ఎఎంసి చైర్మన్, ఆయా మండల జడ్పీటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల నాయకులు పాల్గొన్నారు.



## ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సు

హాజీపూర్ ఏప్రిల్ 7, (విజయం న్యూస్):

ఆరోగ్య పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అందరికీ సేవలు అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాసు మీడియా కో ఆర్డినేటర్ బుక్క వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం హాజీపూర్ మండలం దొనబండ పల్లె దవాఖాన లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అందరికీ ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజలందరూ ఆరోగ్యం కోసం ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం నినాదంలో భాగంగా జిల్లాలోని 121పల్లె దవాఖానలో స్థానిక ఆరోగ్య కార్యకర్తల ద్వారా అహోగాహన కార్యక్రమాలు నిర్వహించిన్నట్లు తెలిపారు. జీవన శైలి, మంచి అలవాట్లను అలవర్చుకొవలన్నారు. గుండె వ్యాధుల నివారణకు అందరికీ సీఫీఆర్ ట్రైనింగ్ త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎండాకాలంలో వడ దెబ్బ కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ నామ్ దేవ్, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ సుమలత, ఆశా వర్కర్లు రజిత, స్రవంతి పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగుల బస్సు పాస్ మేళా

ఇచ్చోడ (గుడిహత్నూర్) ఏప్రిల్ 07 (విజయం న్యూస్) :



గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పన శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. కావున నూతనంగా దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ తీసుకున్నవారు, గతంలో తీసుకున్న గడువు అయిపోయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 50 రూపాయల రుసుము చెల్లించాలని, ఒక పాస్ పోర్ట్ ఫొటో, ఆధార్ కార్డు జిరాక్స్, సదరం సర్టిఫికెట్ తీసుకొని రావాలన్నారు.



## రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరుతో తీవ్ర ఇబ్బందులు

ఇచ్చోడ ఏప్రిల్ 07 (విజయం న్యూస్) :

ఇచ్చోడ మండల కేంద్రంలోని విఠలేశ్వర మందిరం మార్గంలో డ్రైనేజీలో రోడ్డుపై నీరు పారుతోంది కాలనీవాసులు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మురుగు కాలువలో పూడిక తొలగించి రోడ్డుపై నీరు నిల్వ కుండ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ డ్రైనేజీ మరమ్మత్తులు చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల అదుపు: డిఎస్పి



ఇచ్చోడ అదిలాబాద్ ఏప్రిల్ 07 (విజయం న్యూస్) :

చాలా చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో నేరాలను అదుపు చేసేందుకు చాలా మేరకు ఆస్కారం ఉంటుందని ఆదిలాబాద్ డిఎస్పి ఉమేందర్ అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బూర్నూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో విలేజ్ డెవలప్మెంట్ ఫండ్ తో గ్రామంలో ఏర్పాటు చేసిన 7 సీసీ కెమెరాలను సర్పంచ్ కుంర్ర భీం బాయి ముకుంద్ రావు కలిసి శుక్రవారం డిఎస్పీ ప్రారంభించారు. ఈ మేరకు డీఎస్పీ ఉమేందర్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. బూర్నూర్ గ్రామస్తులను ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామంలో ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రఘుపతి, ఎస్సై నాగనాథ్, సర్పంచ్ మేకల గంగాధర్, సాయిరి స్వామి, ఎనుపోతుల స్వామి, మునిగల సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.